# REVIEW 2

## Lesson 12

### కూరగాయలు ఏం ఉన్నాయి?

### WHAT VEGETABLES ARE AVAILABLE?

| | |
|---|---|
| రవి : ఏమయ్యా! కూరగాయలు ఏం ఉన్నాయి? | Hey! What are the vegetables available with you? |
| కొట్టతను : రండి సార్! తాజా కూరగాయలున్నాయి. | Please come, sir! Fresh vegetables are available. |
| రవి : వంకాయలున్నాయా? | Are brinjals available? |
| కొట్టతను : వంకాయలూ, బీరకాయలూ, టొమేటోలూ, చిక్కుడుకాయలూ, దోసకాయలూ, కేబేజీ ఉన్నాయండీ! | Brinjal, *bīrakāy*, tomato, beans, cucumber and cabbage are available, sir. |

| | | |
|---|---|---|
| రవి | : ఆకుకూరలు ఏం ఉన్నాయి? | What are the potherbs available? |
| కొట్టతను | : తోటకూరా, పాలకూరా, బచ్చలికూరా, గోంగూరా ఉన్నాయండీ. గోంగూర తాజాది. తీసుకోండి. | *Tōṭakūrā*, *pālakūrā, spinach*, *gōngūrā* are available, sir. The *gōngūra* is fresh. Please take it. |
| రవి | : పచ్చిమిరపకాయలు లేవా? | Don't you have green chillies? |
| కొట్టతను | : ఉన్నాయండీ! ఇవిగో. | We have them, sir! Here they are! |
| రవి | : వంకాయలు ఎంత? | What is the price of brinjal? |
| కొట్టతను | : కిలో పన్నెండు రూపాయలండీ. | Rs. 12 a K.G., sir. |
| రవి | : బీరకాయలు ? | *Bīrakāy*? |
| కొట్టతను | : కిలో పదకొండున్నర. | Rs. 11.50 a K.G. |
| రవి | : కేబేజీ ఎంత? | How much does the cabbage cost? |
| కొట్టతను | : కిలో పది రూపాయలు. | Rs. 10 a K.G. |
| రవి | : వంకాయలు ఒక కిలో, బీరకాయలు రెండు కిలోలు ఇవ్వు. | Give me a K.G. of brinjal, two K.Gs. of *bīrakāy*. |
| కొట్టతను | : తీసుకోండి. | Please take them. |
| రవి | : ఆ కాయలు వెయ్యకు. మంచివి వెయ్యి. | Don't put those ones. Put good ones. |
| కొట్టతను | : ఇవి బాగున్నాయండి. | These are good, sir. |

| | |
|---|---|
| రవి : కేబీజీ కూడా ఒక కిలో ఇవ్వు. | Give a K.G. of cabbage also. |
| కొట్టతను : కేబీజీ ఒకటిన్నర కిలో ఉందండీ! | This cabbage is weighing one and a half K.G., sir! |
| రవి : సరే, ఇవ్వు. పచ్చిమిరపకాయలు పావుకిలో ఇవ్వు. అల్లం కూడా యాభై గ్రాములు ఇవ్వు. | Okay, give it. Give me a quarter K.G. of green chillies. Add 50 grams of ginger too. |
| కొట్టతను : మొత్తం యాభైతొమ్మిది రూపాయలు సార్. | It is, in total, Rs. 59, sir! |
| రవి : ఇదిగో, తీసుకో. ఇప్పుడు సిటీ బస్సు ఉందా? | Take it. Is there any city bus now? |
| కొట్టతను : లేదు సార్. ఇప్పుడు టైం ఎంత సార్. | No, sir! What is the time now, sir! |
| రవి : ఏడు ముప్పావు. | Seven and three quarters. |
| *** | *** |
| సుగుణ : పద్మా! బాగున్నావా? | Padma! How do you do? |
| పద్మ : ఆ! మీరందరూ బాగున్నారా? రా, కూర్చో. | Fine. How are you? Come on, sit. |
| సుగుణ : మీ స్నేహితురాలి ఇల్లెక్కడ? | Where is your friend's house? |
| పద్మ : ఎవరిల్లు? | Whose house? |
| సుగుణ : విజయ ఇల్లు. | Vijaya's house. |

| | |
|---|---|
| పద్మ : సరోజ ఇంటి దగ్గర. వాళ్ళ ఇళ్ళు మన స్కూలు దగ్గరే! | It is near Saroja's house. Their houses are near our school. |
| సుగుణ : సరోజ ఇల్లు మన స్కూలు దగ్గరేనా? | Is Saroja's house near our school? |
| పద్మ : అవును. ఈ పుస్తకాలు ఎవరివి? నీవేనా? | Yes.Whose books are these? Yours? |
| సుగుణ : నావికావు. కొన్ని మా తమ్ముడివి. కొన్ని వాడి స్నేహితుడివి. | Not mine. Some of them are my younger brother's. Some of them are his friend's. |
| పద్మ : వాళ్ళ స్కూళ్ళు ఎక్కడ ? | Where are their schools? |
| సుగుణ : వాళ్ళిద్దరి స్కూలూ ఒక్కటే. | They are from the same school. |

## EXERCISES

**a**. Answer the following questions using the cue words as shown in the model.

**Model**

రవి గదిలో ఉన్నాడా? (క్లాసు)

రవి గదిలో లేడు. క్లాసులో ఉన్నాడు.

1. నేను గోడ దగ్గర ఉన్నానా? (బల్ల)
2. మీరు స్కూల్లో ఉన్నారా? (కాలేజీ)
3. నువ్వు రవి ఇంటి దగ్గర ఉన్నావా? (గోపి ఇల్లు)
4. అతను ఇక్కడ ఉన్నాడా? (అక్కడ)
5. వాళ్ళు గదిలో ఉన్నారా? (క్లాసు)

**b.** Rewrite the following sentences as shown in the models.

**Model (i)**

రవి క్లాసులో లేడు; గిరి క్లాసులో లేడు.
రవీ గిరీ క్లాసులో లేరు.

1. సుగుణ ఇక్కడ ఉంది.
   గిరిజ ఇక్కడ ఉంది.
2. నేను ఈ ఫోటోలో లేను.
   నువ్వు ఈ ఫోటోలో లేవు.
3. నువ్వు గదిలో లేవు.
   అతను గదిలో లేడు.

**Model (ii)**

నీ పుస్తకం ఇవ్వు.
నీ పుస్తకం ఇవ్వకు.

1. రవీ! ఇలా రా!
2. మీరు ఈ కలం తీసుకోండి.
3. నువ్వు ఈ కుర్చీలో కూర్చో.
4. ఆ ఫాను వెయ్యి.

**Model (iii)**

ఇది నా కుర్చీ
ఈ కుర్చీ నాది.

1. అది సుబ్బారావు పుస్తకం.
2. ఇది మన దేశం.
3. ఇవి వాళ్ళ కుర్చీలు.
4. అది మంచి పుస్తకం.
5. అవి కొత్త సంచీలు.

**Model (iv)**

ఇప్పుడు టైము ఐదుంబావు.
ఇప్పుడు టైము ఐదూ పదిహేను.

1. ఇప్పుడు టైము మూడుంబావు.
2. ఇప్పుడు టైము ఆరున్నర.
3. అప్పుడు టైము ఒకటింబావు.
4. అప్పుడు టైము పదిమ్ముప్పావు.
5. అప్పుడు టైము రెండుమ్ముప్పావు.

**Model (v)**

ఇవి రెండు పుస్తకాలు.
ఇవి రెండూ పుస్తకాలు.

1. వాళ్ళు ముగ్గురు స్నేహితులు.
2. వీళ్లు నలుగురు డాక్టర్లు.
3. అవి నాలుగు కుర్చీలు.
4. ఇవి మూడు కలాలు.

**c.** Fill in the blanks using the correct forms of the words given in parentheses.

**Model**

................. (అతను) పేరేమిటి?
అతని పేరేమిటి?

1. ............ (అది) పేరు ఏమిటి?
2. ............ (అవి) పేరేమిటి?
3. ............ (ఇవి) పేరేమిటి?
4. ............ (వాడు) పేరు రవి.
5. ............ (వీడు) పేరు రాము.
6. ............ (వీళ్లు) కాలేజీ ఎక్కడ?
7. మీ ....... (ఇల్లు) నెంబరు 32.
8. ఈ ....... (కలాలు) ఖరీదు ఎంత?

**d.** Answer the following questions.

1. ఇవ్వేళ శుక్రవారం. మొన్న ఏం వారం?
2. రేపు గురువారం. నిన్న ఏం వారం?
3. రిపబ్లిక్ డే మర్నాడు ఎన్నో తారీకు?
4. ఎల్లుండి సోమవారం. మొన్న ఏం వారం?
5. నిన్న ఆదివారం. ఇవ్వేళ ఏం వారం?
6. గాంధీ జయంతి ఏ నెలలో? ఎన్నో తారీకు?

**e.** Write the following numerals in Telugu words.

46 39 57 25 14 9 40 50 18

**f.** Combine the following.

1. ఇదుగో+అండీ= ..............
2. చెల్లెలు+లు(plural suffix) ...........
3. రచయితలే+ఆ? = ................?
4. కుర్చీ+ఆ? = ............?
5. అదుగో+అమ్మా ............
6. ఇల్లు+లు(plural suffix) ............

**g.** Fill in the blanks with ఎన్ని or ఎంత or ఎంతమంది whichever is appropriate.

1. మీ క్లాసులో ......... విద్యార్థులున్నారు?
2. మీ గదిలో ......... పుస్తకాలున్నాయా?
3. అవి ........ కుక్కలు.
4. మీ పుస్తకం ఖరీదు .......... ?
5. వాళ్లు ........... ?
6. ఇప్పుడు టైము ......... ?

**h.** Answer the question based on the picture.

1. ఇప్పుడు టైము ఎంత?
2. పావుగంట తర్వాత టైము ఎంత?
3. ఇరవై నిమిషాల తర్వాత టైము ఎంత?
4. ఒక గంట తర్వాత టైము ఎంత?
5. నలభై నిమిషాల తర్వాత టైము ఎంత?




**i.** Match the following.

| | | | |
|---|---|---|---|
| 1. | వాడు | అరుగో | ( ) |
| 2. | మా చెల్లెలు | అవిగో | ( ) |
| 3. | మా నాన్నగారు | అడుగో | ( ) |
| 4. | నా పుస్తకాలు | అదుగో | ( ) |

## VOCABULARY

| | |
|---|---|
| కూరగాయలు | vegetables |
| తాజా | fresh |
| బీరకాయ | the sharp angled cucumber fruit |
| చిక్కుడుకాయ | the pod of bean plant |
| ఆకుకూర | potherb. green leafy vegetables |
| తోటకూర | a certain potherb |
| బచ్చలకూర | Indian spinach |
| పచ్చిమిరపకాయ | green chilly |
| అల్లం | ginger |
| సిటీబస్సు | city-bus |
| కొట్టతను | shop-man (shop-keepter) |
| వంకాయ | brinjal fruit |
| టొమేటో | tomato |
| కేబేజీ | cabbage |
| కాయ | green unripe fruit |
| పాలకూర | a certain potherb |
| గోంగూర | leaf of a hemp plant used as a vegetable |
| కిలో | kilogram |
| గ్రాము | gram |